# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 | సంచిక : 139 | గురువారం 22, జనవరి 2026 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


# అవన్నీగుంపు మేస్త్రీ, గుంటనక్క డ్రామాలు



**ఫోన్ ట్యాపింగ్ తో ఏం చేస్తారు**
**రిజర్వేషన్ల అంశాన్ని పక్కదారి పట్టిస్తున్నారు**
**జాగృతి అధ్యక్షురాలు కవిత**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

హరీష్, రేవంత్ కలిసి నాటకాలు ఆడుతున్నారని కల్వకుంట్ల కవిత విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పక్కదారి పట్టించేందుకే ఈ నాటకమన్నారు. పట్టణాల్లో జరిగే ఈ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, ..మిగతా 3లో

# కివీస్‌పై టీమిండియా ఘన విజయం



**48 పరుగుల తేడాతో గెలుపు**
**84 పరుగులతో చెలరేగిన అభిషేక్ శర్మ**
**చివరిలో రింకూ సింగ్ మెరుపు ఇన్నింగ్స్**




**నాగ్‌పూర్, (ప్రజాస్వరం):**

నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత జట్టు 48 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించింది. 239 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ చివరికి 20 ఓవర్లలో 7 వికెట్లకు ..మిగతా 2లో

## సింగరేణి అక్రమాలపై దర్యాప్తు


**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**
**రాష్ట్రం ముందుకొస్తే**
**కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది**
**ఈ విషయంపై రేవంత్ కు లేఖ రాస్తా**
**ఒక్క నైనీ బ్లాక్ సహా అన్ని టెండర్లు, కొనుగోళ్లపై సమగ్ర దర్యాప్తు**
**కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బంగారు బాతుల సింగరేణి**


02

## ‘బొగ్గు’అవినీతిపై విచారణకు సిద్ధం

**ఈ అంశంపై సీఎంతో మాట్లాడతా**
**బీఆర్ఎస్ ఆరోపణల్లో వాస్తవం లేదు**
**కాంగ్రెస్ ను తట్టుకోలేక ఒక్కటవుతోన్న బీజేపీ, బీఆర్ఎస్**
**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**


02



# నెక్స్ట్ కేసీఆర్..?

**ఫోన్ ట్యాపింగ్ లో మాజీ సీఎం**
**బీఆర్ఎస్ లో చర్చ**
**సజ్జనార్ వ్యూహం అదేనా..?**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**


తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పుడు అత్యంత కీలక ఘట్టానికి చేరుకుంది. మాజీ మంత్రి హరీష్ రావు విచారణ ముగియడంతో, ..మిగతా 3లో

## హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్..?

**అనుమానాలు వ్యక్తం చేసిన హరీష్**
**వివరాలతో వివరించిన సిట్**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావుకు ఈ కేసులో ఊహించని ట్విస్ట్ చోటు చేసుకుంది. బీఆర్ఎస్ లో నెంబర్ టూగా ఉన్న ..మిగతా 3లో






# పెట్టుబడుల వరద

**తెలంగాణలో పెట్టుబడులకు ప్రపంచ దిగ్గజ కంపెనీల సముఖత**
**భారీ పెట్టుబడులతో ముందుకు వస్తున్న వైనం**
**దావోస్ లో ప్రపంచ దిగ్గజ కంపెనీలతో తెలంగాణ రైజింగ్ బృందం భేటీలు**
**రూ. వెయ్యి కోట్ల పెట్టుబడి ఒప్పందం కుదుర్చుకున్న అమెరికాకు చెందిన సర్గాడ్**
**హైదరాబాద్ లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరణకు ముందుకు వచ్చిన కాలిఫోర్నియా**
**ప్రపంచంలోనే తొలి బ్యూటీ–టెక్ జీసీసీ ఏర్పాటుకు లోరియల్ అంగీకారం**
**రూ.12,500 కోట్లతో రాష్ట్రంలో ‘రష్మి గ్రూప్’ స్టీల్ ప్లాంట్**
**ఏబీ ఇన్‌బెవ్.. యూనిట్ విస్తరణకు సిద్ధం**
**ఇకపై ప్రతి జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు**
**దావోస్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదన**
**జాయిన్ ది రైజ్ కార్యక్రమంలో తెలంగాణ విజన్ ప్రదర్శన**

**దావోస్ (ప్రజాస్వరం) :**

తెలంగాణ రైజింగ్ బృందం దావోస్ పర్యటన సత్ఫలితాలిస్తున్నది. అక్కడ జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రులు, అధికారుల బృందం ప్రపంచ విదేశీ కంపెనీ ప్రతినిధులతో చర్చలు.. సమావేశాలు నిర్వహిస్తున్నది. ఇప్పటికే పదికి పైగా కంపెనీలు.. విదేశీ మంత్రులతో భేటీ అయిన బృందం... తెలంగాణకు రూ. పది వేల కోట్లకు పైగా కంపెనీలు, స్టార్టప్ లు స్థాపన, కంపెనీల విస్తరణకు ఒప్పందాలు కుదుర్చుకున్నది. రెండో రోజు పర్యటనలో భాగంగా.. సీఎం బృందం కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నది. ఇందులో భాగంగా.. విమానయాన రంగంలో పేరొందిన అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థ రాష్ట్రంలో మెయింటెనెన్స్ అండ్ రిపేర్ యూనిట్ నెలకొల్పనుంది. రాబోయే 3 నుంచి 5 ఏళ్లలో దశలవారీగా రూ.వెయ్యి కోట్ల వరకు పెట్టుబడులు పెట్టేందుకు ..మిగతా 2లో

## ప్రాజెక్టుల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయాలి

**ఎస్.ఎల్.బి.సి టన్నెల్ పూర్తికై ప్రత్యేక విభాగం**
**కాళేశ్వరం పునరుద్ధరణ డిజైన్లు నెలలోపు పూర్తి**
**నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలకై పర్యావరణ అనుమతులకు ఒత్తిడి పెంచాలి**
**పూడిక తీత పనులకు ప్రాధాన్యం**
**ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**


03

## హరీష్ రావు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**హరీశ్ రావు తెలంగాణ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్న చామల కిరణ్ కుమార్ రెడ్డి**
**ఫోన్ ట్యాపింగ్ కేసులో నిజంగా ఏం జరిగిందో సమాజానికి తెలియజెప్పేందుకే సిట్ దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో వాస్తవాలు ప్రజలకు తెలియకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ట్రిక్ ప్లే చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. నిన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ..మిగతా 3లో



## ఇది మీ అజ్ఞానమా? లేక చీకటి ఒప్పందమా..?

**రేవంత్‌తో కిషన్ రెడ్డికి చీకటి ఒప్పందం ఉందన్న కేటీఆర్**
**దొంగే వచ్చి దర్యాప్తు కోరమనడం విడ్డూరంగా ఉందని విమర్శలు**
**సీఎం బంధువు కోసమే సింగరేణి టెండర్లలో అక్రమాలు అంటూ ధ్వజం**
**సింగరేణిని ప్రైవేటీకరించేందుకే బీజేపీ, కాంగ్రెస్ కుట్ర అని వ్యాఖ్యలు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

సింగరేణి బొగ్గు గనుల టెండర్ల కుంభకోణంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ స్కామ్‌పై కేంద్ర బొగ్గు ..మిగతా 3లో



# కివీస్‌పై టీమిండియా ఘన విజయం

మొదటిపేజీ తరువాయి

190 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. ఈ విజయంతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా 10 ఆధిక్యంలో నిలిచింది.
ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. సంజూ శాంసన్ (10), ఇషాన్ కిషన్ (8) స్వల్ప స్కోర్లకే ఔటయ్యారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన అభిషేక్ శర్మ, కేవలం 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లతో 84 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (32) అతనికి చక్కటి సహకారం అందించాడు. చివర్లో రింకూ సింగ్ 20 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 44 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడంతో భారత జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.
భారీ లక్ష్యఛేదనలో కివీస్ కు ఆదిలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్ డెవాన్ కాన్వే (0), రచిన్ రవీంద్ర (1) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. అయితే, గ్లెన్ ఫిలిప్స్ 40 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 78 పరుగులు చేసి ఒంటరి పోరాటం చేశాడు. అతనికి మార్క్ చాప్‌మన్ (39) జత కలిసినప్పటికీ, భారీ లక్ష్యం ముందు వారి పోరాటం సరిపోలేదు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో కివీస్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 190 పరుగులకే పరిమితమైంది. భారత బౌలర్లలో శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి చెరో రెండు వికెట్లు పడగొట్టగా, అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.




# సింగరేణి అక్రమాలపై దర్యాప్తు

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది
- ఈ విషయంపై రేవంత్ కు లేఖ రాస్తా
- ఒక్క నైనీ బ్లాక్ సహా అన్ని టెండర్లు, కొనుగోళ్లపై సమగ్ర దర్యాప్తు
- అవినీతి, అక్రమాలకు సంస్థ కేరాఫ్ గా మారింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బంగారు బాతుల సింగరేణి
- మంత్రుల కొట్లాటతోనే అవినీతి బయటికి

హైదరాబాద్, (ప్రజాస్వరం):



తెలంగాణలో సింగరేణి అక్రమాలపై దర్యాప్తు జరగాల్సిందేనని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం.. విచారణ అంశాన్ని పరిశీలిస్తుందని చెప్పారు. సింగరేణిని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రుల మధ్య వాటాల వివాదంతోనే సింగరేణి అవినీతి అంశం వెలుగులోకి వచ్చిందన్న కిషన్ రెడ్డి.. ఒక్క నైనీ బ్లాకే మాత్రమే కాకుండా పూర్తి స్థాయిలో దర్యాప్తు జరగాలన్నారు. సింగరేణి నిర్వహణ బాధ్యత కేంద్ర తీసుకుంటుందని చెప్పారు. ఈ విచారణపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాస్తానని కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఒడిశాలోని నైనీ బొగ్గు గనిపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతోందన్నారు. అందుకే ఈ విషయంలో స్పష్టత ఇచ్చేందుకే తాను మీడియా ముందుకు వచ్చానన్నారు. తెలంగాణలో నాలుగు ఉమ్మడి జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్‌ను సింగరేణిని వాడుకుంటున్నాయని ఆరోపించారు. గతంలో సింగరేణి మైనింగ్ చేస్తామని ముందుకొస్తే బీఆర్ఎస్ బెదిరించి బ్లాక్‌లు.. ప్రైవేటు సంస్థలకు వెళ్లేలా వ్యవహరించిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పంథాను కొనసాగిస్తోందని ఆరోపించారు. అందుకే తాడిచర్ల కోల్ బ్లాక్‌ను కేంద్రం జెన్‌కోకు కేటాయించిందని తెలిపారు. తెలంగాణ విద్యుత్ సంస్థలకు బొగ్గును అందించాలని కేంద్రం నైనీ కోల్ బ్లాక్2 ను తమ రాష్ట్రానికి కేటాయించిందన్నారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందని స్పష్టం చేశారు.
ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై తాను చర్చించానన్నారు. ఇందులో కీలక విషయాలు వెలుగుచూశాయన్నారు. నైనీ బొగ్గు గనులకు చివరి అనుమతులు వచ్చాక టెండర్లు పూర్తి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నాన్చుతోందని అన్నారు. టెండర్లను రద్దు చేయడం సింగరేణికి ప్రత్యక్షంగా అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు. సైట్ విజిట్‌కు సింగరేణి సర్టిఫికెట్ ఇవ్వాలనే నిబంధన పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్రమంత్రి తప్పుబట్టారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ అనేది సెల్ఫ్ సర్టిఫికేషన్ నిబంధన మాత్రమేనని అన్నారు. కానీ సింగరేణి ఇవ్వాలనే నిబంధన పెట్టడం ఏంటని ప్రశ్నించారు. దీని అర్థం.. వారికి నచ్చిన వారికి నైనీ బ్లాక్ ఇవ్వాలని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. సింగరేణి సంస్థపై పూర్తి హక్కులు కేంద్రానివే అన్నట్లు రాష్ట్రంలో జరుగుతున్న ప్రచారాన్ని కిషన్ రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా సంస్థలోని వాటాల వివరాలను ఆయన స్పష్టం చేశారు. సింగరేణిలో తెలంగాణకు 51 శాతం వాటా ఉండగా, కేంద్రానిది 49 శాతం వాటా ఉందన్నారు. మెజారిటీ వాటా రాష్ట్ర ప్రభుత్వం వద్దే ఉన్న నేపథ్యంలో.. సంస్థను కాపాడుకోవడంలో రాష్ట్రం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ సింగరేణి అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.

**సింగరేణి పరిస్థితి దిగజారింది**

తెలంగాణ ఏర్పాటు తర్వాత సింగరేణి సంస్థ నిర్వహణలో వస్తున్న మార్పులు, కొన్ని నిర్ణయాల ఫలితంగా సంస్థ పరిస్థితి దిగజారుతోందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు లాభాల బాటలో ఉన్న సంస్థ, ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకోవడం దురదృష్టకరమన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం రూ.47 వేల కోట్ల బకాయి ఉందన్న కేంద్రమంత్రి.. గ్రేడ్11 కోల్‌ను టన్నుకు రూ.4,800కి అమ్ముతోందని అన్నారు. కోల్ ఇండియా గ్రేడ్11 కోల్‌ను రూ.1,605కి అమ్ముతోందని తెలిపారు. సింగరేణి బొగ్గు క్వాలిటీ కూడా తగ్గుతోందని చెప్పారు. అందుకే తెలంగాణ బొగ్గు కొనుగోలుకు ఏపీ సహా పలు రాష్ట్రాలు వెనకడుగు వేస్తున్నాయని అన్నారు.

# పెట్టుబడుల వరద

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వంతో సర్గడ్ సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భాగంగా దావోస్‌లో, సర్గాడ్ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ శ్రీనివాస్ తోట రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. తెలంగాణలో విమానాల నిర్వహణ, మరమ్మత్తులు, పునరుద్ధరణ కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఆసక్తిని సంస్థ ప్రతినిధులు వ్యక్తం చేశారు. సర్గాడ్ సంస్థకు ఏరోస్పేస్, రక్షణ, ఆటోమొబైల్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో విశేష అనుభవం ఉంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణను మూడు ప్రత్యేక జోన్లు గా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సేవల రంగానికి కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, తయారీ రంగానికి పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ , వ్యవసాయం, గ్రీన్ ఎకానమీ కి రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్‌లలో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నామని , ఈ ప్రాంతాల్లో ఏదైనా ఒక చోట ఎంఆర్వో కేంద్రం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సంస్థ సీఈఓ కు సూచించారు. వరంగల్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి అత్యధిక ప్రోత్సాహకాలు అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఈ పెట్టుబడులతో తెలంగాణలోని ఎంఎస్ఎంఈలకు పరికరాల తయారీ రంగంలో కొత్త అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

**హైదరాబాద్ రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరణ**

కాలిఫోర్నియాకు చెందిన బ్లైజ్ సంస్థతో రాష్ట్ర సర్కార్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సంస్థ డేటా సెంటర్ అర్టిఫిషియల్ కంప్యూటింగ్కు తక్కువ శక్తి వినియోగించే ఏఐ హార్డ్‌వేర్, ఫుల్‌స్టాక్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోంది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో బ్లైజ్ కో ఫౌండర్ సీఈఓ దినాకర్ మునగాలా... సీఎంరేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలు వేగవంతమవుతాయి. ఇప్పటికే బ్లైజ్ సంస్థ హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్, ఇంజినీరింగ్ సెంటర్‌ను నిర్వహిస్తోంది. తమ ఆర్ అండ్ డీ సెంటర్‌ను విస్తరించే పెట్టుబడులు, ప్రణాళికలపై ఈ సందర్భంగా చర్చలు జరిగాయి. హెల్త్‌కేర్ డయాగ్నోస్టిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్ ఆటోమేషన్, ఎనర్జీ ఎఫిషియెన్సీ వంటి రంగాల్లో ఏఐ ద్వారా పరిష్కారాలను పైలట్ ప్రాజెక్టులుగా అమలు చేసే అవకాశాలపై కూడా చర్చ జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దడం... వచ్చే రెండు దశాబ్దాల్లో మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యానికి అత్యంత కీలకమని అన్నారు. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, క్వాంటం కంప్యూటింగ్, హార్డ్‌వేర్, ఆటోమేషన్ రంగాల్లో తెలంగాణ వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. దేశంలోనే టెక్నాలజీ హబ్గా తెలంగాణ వృద్ధి సాధిస్తోందని అన్నారు. బ్లైజ్ సంస్థ హైదరాబాద్ ఆర్ అండ్ డీ యూనిట్ విస్తరణకు ప్రభుత్వం తగిన మద్దతు అందిస్తుందని హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఏఐ రంగంలో పెట్టుబడులు, పరిశోధనలు, ఆవిష్కరణలకు ఇది వ్యూహాత్మక కేంద్రంగా పని చేస్తుందని వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఏఐ గమ్యస్థానంగా తీర్చిదిద్దాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు.

**ఈ ఏడాది నవంబర్ లో ప్రపంచంలోనే తొలి బ్యూటీ–టెక్ జీసీసీ ఏర్పాటు**

ప్రపంచంలోనే తొలి బ్యూటీ-టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ను హైదరాబాద్లో ఏర్పాటు చేస్తున్నట్లు లోరియల్ సంస్థ ప్రకటించింది. ఈ అత్యాధునిక కేంద్రాన్ని ఈ ఏడాది నవంబర్ లో ప్రారంభించనుంది. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ -2026లో సీఎం రేవంత్ రెడ్డి లోరియల్ సీఈవో నికోలస్ హియెరోనిమస్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో లో హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులతో బ్యూటీ-టెక్ జీసీసీ ఏర్పాటు చేసే నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ జీసీసీ ఏర్పాటుతో లోరియల్‌కు గ్లోబల్ ఇన్నోవేషన్, టెక్నాలజీ, డేటా, సప్లై చైన్ కార్యకలాపాలకు హైదరాబాద్ కీలక కేంద్రంగా నిలవనుంది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, అనలిటిక్స్ రంగాల్లో రూపొందించే సాంకేతిక పరిష్కారాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న లోరియల్ యూనిట్లకు అందిస్తామని హియెరోనిమస్ తెలిపారు. దీంతో గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్ కార్యకలాపాలకు హైదరాబాద్ ప్రాముఖ్యత మరింత పెరుగనుంది. నవంబర్‌లో జీసీసీ ప్రారంభోత్సవానికి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును లోరియల్ ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. లోరియల్ జీసీసీని హైదరాబాద్‌కు తీసుకురావాలన్న ఆలోచనపై సీఎం ప్రత్యేక ఆసక్తి చూపారని, ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. హైదరాబాద్ పెట్టుబడులకు అనువైన ప్రదేశమని చెప్పారు. మెడ్‌టెక్, హెల్త్‌టెక్ మాత్రమే కాకుండా బ్యూటీ-టెక్ వంటి కొత్త విభాగాల్లోనూ తెలంగాణ ముందుంటోందని మంత్రి అన్నారు. ఇప్పటికే మారియెట్, వ్యాన్ గార్డ్, నెట్ ఫ్లిక్స్, మెక్ డోనాల్డ్స్, హినెకెన్ , జాగర్ , కోస్ట్కో వంటి గ్లోబల్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీలను ఏర్పాటు చేశాయన్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ గురించి ప్రతినిధి బృందం ఈ సందర్భంగా వివరించింది. జీసీసీతో పాటు మాన్యుఫాక్షరింగ్ యూనిట్ ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అవకాశాలను పరిశీలించాలని లోరియల్ను ఆహ్వానించారు. రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు, పరిశ్రమల ఎకోసిస్టమ్‌ను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో తయారీ రంగంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు హియెరోనిమస్ సానుకూలంగా స్పందించారు

**ఇకపై ఏటా హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు**

ప్రతి ఏడాది జులై లో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరిగిన 'జాయిన్ ది రైజ్' కార్యక్రమంలో ఈ ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ప్రస్తుత కాలంలో పెట్టుబడుల ఒప్పందాలు, వ్యాపార వాణిజ్య నిర్ణయాలకు ఒక సంవత్సరం చాలా ఎక్కువ సమయమని సీఎం అన్నారు. అందుకే ప్రతి ఏడాది జులై లేదా ఆగస్టులో హైదరాబాద్‌లో ఫాలోఅప్ ఫోరం నిర్వహించాలని వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రతినిధులకు సూచించారు. ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని, రూ.5.75 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించిందని సీఎం తెలిపారు. ప్రతి ఏడాది మేము ఎంవోయూలపై సంతకాలు చేయడానికి దావోస్ కు వస్తామన్నారు.. కానీ ఈసారి గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావటంతో, తెలంగాణ రైజింగ్ విజన్, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పాలసీలను ప్రపంచానికి చూపించడానికి వచ్చినట్లు సీఎం వెల్లడించారు. గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా మారిందని సీఎం అన్నారు. మూసీ నది పునరుజ్జీవనంతో పాటు రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేసి నైట్ టైమ్ ఎకానమీపై దృష్టి పెడుతామని చెప్పారు. దేశంలోనే 24 గంటలు పనిచేసే తొలి నగరంగా హైదరాబాద్ ను అభివృద్ధి చేస్తామన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని ప్రకటించారు. ఇందులో 50 శాతం కంటే ఎక్కువ గ్రీన్ కవర్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలను ప్రదర్శించారు. అదే వేదికపై తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, తెలంగాణ నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-2030ను ఆవిష్కరించారు. సమావేశంలో పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి హైదరాబాద్ లో మెట్రో రైలు విస్తరణ, చెరువులు, కుంటల పునరుజ్జీవనం వంటి గేమ్‌చేంజర్ ప్రాజెక్టులను వివరించారు. కొత్తగా ప్రతిపాదించిన కోర్, ప్యూర్, రేర్ ఆర్థిక వృద్ధి జోన్ల ప్రణాళికలను ప్రస్తావించారు. తెలంగాణకు అపారమైన పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని, సాంకేతికత, అనుభవం, నైపుణ్యాల పరంగా గ్లోబల్ కంపెనీల సహకారం స్వీకరిస్తామని అన్నారు. ప్రముఖ నటుడు చిరంజీవి ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సీఎం తో కలిసి ఆయన విందులో పాల్గొన్నారు.




**రూ.12,500 కోట్లతో రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్**

డక్టైల్ ఐరన్ (డీఐ) పైపుల తయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్, తెలంగాణలో స్టీల్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం రష్మి గ్రూప్‌తో కలిసి రూ.12,500 కోట్ల పెట్టుబడికి అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఈ మేరకు రష్మి గ్రూప్ ప్రమోటర్ సజ్జన్ కుమార్ పట్వారి, డైరెక్టర్ సంజిబ్ కుమార్ పట్వారి తెలంగాణ రైజింగ్ బృందంతో భేటీ అయ్యారు. స్టీల్ ప్లాంట్ లేబర్-ఇంటెన్సివ్ తయారీ విధానంతో పనిచేస్తుందని, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని డైరెక్టర్ సంజిబ్ కుమార్ తెలిపారు. ఈ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు ..తెలంగాణ విభిన్న పరిశ్రమలతో బలమైన పారిశ్రామిక వ్యవస్థగా ఎదుగుతోందని , ముఖ్యంగా తయారీ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన అన్ని సహాయసాకారాలు, బొగ్గు సరఫరా లింకేజీలతో సహా అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యంపై చర్చలు జరిగాయి. రష్మీ గ్రూపు ఆసియాలోని 40 దేశాలు, యూరప్, ఆఫ్రికా, ఉత్తర,దక్షిణ అమెరికా దేశాల్లో కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది.

**ఏబీ ఇన్‌బెవ్.. యూనిట్ విస్తరణకు సిద్ధం**

ప్రపంచవ్యాప్తంగా 50కుపైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రపంచంలో అతిపెద్ద బీరు తయారీ సంస్థ ఏబీ ఇన్‌బెవ్, తెలంగాణలో ఇప్పటికే ఉన్న తన తయారీ యూనిట్‌ను విస్తరించేందుకు భారీగా పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. దావోస్ లో 'తెలంగాణ రైజింగ్'ప్రతినిధి బృందం... ఏబీ ఇన్‌బెవ్ చీఫ్ లీగల్ అండ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ జాన్ బ్లడ్తో సమావేశమయ్యారు. తెలంగాణలో ప్రస్తుతం రెండు తయారీ యూనిట్లు నిర్వహిస్తున్న ఏబీ ఇన్‌బెవ్, సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తోంది. రాష్ట్రానికి కొత్త పెట్టుబడి లభించినందుకు సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఆదాయ వృద్ధి, సామర్థ్య నిర్మాణమే కీలకమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విధాన స్థిరత్వం, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార సౌలభ్యంతో తెలంగాణలో పెట్టుబడిదారుల్లో దీర్ఘకాలికంగా విశ్వాసం పెరుగుతోందన్నారు. ఈ సమావేశంలో సర్క్యులర్ వాటర్ వినియోగం, మహిళా సాధికారత, విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించిన సీఎస్ఆర్ వ్యయాలు వంటి అంశాల్లో తెలంగాణతో కలిసి పనిచేసే అవకాశాలపై కూడా చర్చించారు.

**రూ.6 వేల కోట్లతో రియాక్టర్ విద్యుత్ ప్లాంట్ :**

క్లీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రూ.6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ (ఎస్ఎంఆర్) ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధికి స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈఓఐ) సమర్పించింది. ఆ సంస్థ ప్రతినిధులు దావోస్ లో సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ సర్కార్ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2047 నాటికి నెట్ -జీరో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో సుస్థిర అభివృద్ధే తమ లక్ష్యమన్నారు. స్లోవాకియాకు చెందిన ఐక్యూ క్యాపిటల్ , భారత్‌కు చెందిన గ్రీన్ హౌస్ ఎన్విరో సంయుక్త భాగస్వామ్యంలో న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ఏర్పడింది. గరిష్ఠంగా 300 మెగావాట్ల సామర్థ్యంతో తెలంగాణ లో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం పెట్టుబడి విలువ 600 మిలియన్ యూరోలు (సుమారు రూ.6,000 కోట్లు)గా ఉంది. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ ఛైర్మన్ డా. జాన్ బాబిక్, గ్రూప్ సీఈఓ , డైరెక్టర్ అనిల్ కుమార్ బావిసెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈఓ , డైరెక్టర్ మొలుగు శ్రీపాల్ రెడ్డి , స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ పాల్గొన్నారు.

# 'బొగ్గు'అవినీతిపై విచారణకు సిద్ధం

- 'బొగ్గు'అవినీతిపై విచారణకు సిద్ధం
- ఈ అంశంపై సీఎంతో మాట్లాడతా
- బీఆర్ఎస్ ఆరోపణల్లో వాస్తవం లేదు
- కాంగ్రెస్ ను తట్టుకోలేక ఒక్కటవుతోన్న బీజేపీ, బీఆర్ఎస్
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, (ప్రజాస్వరం):

బొగ్గు టెండర్ల విషయంలో వస్తున్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో సమగ్ర విచారణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతామని చెప్పారు. టెండర్ల లో అక్రమలు జరిగాయని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. బుధవారం హైదరాబాద్ లోని దోముల గూడలో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడారు. కేంద్ర నిధుల కేటాయింపు విషయంలో తెలంగాణకు జరుగుతోన్న అన్యాయం గురించి మోదీ సర్కార్ ను ప్రశ్నిద్దామంటే ప్రతిపక్ష నేతలెవరూ ముందుకు రావడం లేదని ఆరోపించారు. నిధులు రాకుండా తెలంగాణలో అభివృద్ధి పడకేసే పరిస్థితి ఉంటే మౌనపాత్ర పోషిస్తోందన్నారు. కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ములేని బీఆర్ఎస్ నేతలు సింగరేణిపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బలీయశక్తిగా ఎదిగిన కాంగ్రెస్ ను ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము లేని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని చెప్పారు. బీజేపీతో కలిసి ఉంటేనే తాము సేఫ్ గా ఉంటామని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. అందుకే కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారన్నారు. తీరా సీబీఐ విచారణకు ఇస్తే.. కిషన్ రెడ్డి, హరీష్ రావు కలిసి సింగరేణి అంశాన్ని తెరపైకి తెచ్చారన్నారు. ఇప్పుడు ఈ విషయంపై సీబీఐ ఎంక్వైరీకి డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి కేటాయింపులను తెప్పించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని హరీష్ రావు, కిషన్ రెడ్డిలకు మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. 2014 నుంచి సింగరేణిలో ఇచ్చిన ఒకే ఒక్క కాంట్రాక్ట్ తప్ప మిగతా కాంట్రాక్టులన్నీ అదనంగా ఇచ్చారని నిరూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఇందుకు హరీష్ రావు సిద్ధమా? అని మంత్రి పొన్నం సవాల్ చేశారు.



# అవన్నీగుంపు మేస్త్రీ ,గుంటనక్క డ్రామాలు

**మొదటిపేజీ తరువాయి**



దీనిపై ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదని ఆమె నిలదీశారు. ఈ రెండు పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని, బాధితులకు ఈ విచారణల ద్వారా న్యాయం జరుగుతుందన్న నమ్మకం తనకు లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముచ్చర్ల సత్యనారాయణ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ వద్ద ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ కూడా ట్యాంక్ బండ్ పై మన తెలంగాణ వారి విగ్రహాలు లేవు. ఆంధ్రా నాయకుల విగ్రహాలు తీసేయమనటం లేదు. అవసరమైన నాడు తప్పకుండా తీసేద్దాం. కానీ మన తెలంగాణ వారి విగ్రహాలు కచ్చితంగా ట్యాంక్ బండ్ పై ఉండాలన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఎందరో అన్‌సంగ్ హీరోల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, తాము అధికారంలోకి వస్తే అమరవీరుడు శ్రీకాంతా చారి జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తామని ఆమె స్పష్టం చేశారు.

**బీసీ రిజర్వేషన్లపై త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం**

రాష్ట్రంలో జరిగిన కులగణనలో బీసీల సంఖ్యను తక్కువగా చూపి కాంగ్రెస్ మోసానికి పాల్పడిందని, కేంద్రం చేపట్టబోయే కులగణన ద్వారా ఆ మోసాన్ని బయటపెట్టే అవకాశం వచ్చిందని కవిత పేర్కొన్నారు. బీసీ ఉపకులాలకు అన్యాయం జరగకుండా ప్రతి కులానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలంగాణ జాగృతి సేకరిస్తుందని, దీనిపై త్వరలోనే మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మహిళలు మరియు యువత రాజకీయాల్లోకి రావాలని, వారికి జాగృతి తరపున పూర్తి మద్దతు ఇస్తామని ఆమె పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు డిమాండ్‌పై స్పందిస్తూ, గత పదేళ్లుగా ఈ డిమాండ్‌ను అణిచివేసిన కేటీఆర్, ఇప్పుడు దాని గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాల పునర్విభజన జరిగినప్పుడు సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయడంతో పాటు, ప్రొఫెసర్ జయశంకర్ గారి పేరును ఒక జిల్లాకు పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా ఇంకా పూర్తి స్థాయిలో అవతరించకపోయినప్పటికీ, తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడే వారికి అండగా ఉంటామని కవిత స్పష్టం చేశారు.

# నెక్స్ట్ కేసీఆర్..?

**మొదటిపేజీ తరువాయి**

తదుపరి అడుగులు నేరుగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వైపు పడుతున్నట్లు స్పష్టమైన సంకేతాలు అందుతున్నాయి. దర్యాప్తు సంస్థలు సేకరించిన సాంకేతిక ఆధారాలు, అరెస్టయిన అధికారుల వాంగ్మూలాల ఆధారంగా విచారణ ప్రక్రియ ఇప్పుడు గులాబీ బాస్‌ను చుట్టుముట్టేలా కనిపిస్తోంది.కేటీఆర్ కూడా .. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**సజ్జనార్ వ్యూహం - కేసీఆర్ టార్గెట్**

పెద్ద స్థాయి నేతలను, ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని విచారించాలంటే దానికి తగిన ధైర్యం, పక్కా ప్రణాళిక ఉన్న అధికారి అవసరమని భావించిన ప్రభుత్వం, ఐపీఎస్ అధికారి సజ్జనార్ రంగంలోకి దించినట్లుగా కనిపిస్తోంది. సజ్జనార్ నేతృత్వంలోని సిట్ ఇప్పటికే హరీష్ రావును ఏడున్నర గంటల పాటు విచారించి, కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ విచారణలో లభించిన వివరాలను గతంలో అధికారులు ఇచ్చిన స్టేట్‌మెంట్లతో సరిపోల్చిన తర్వాత, ఈ వారం చివర్లో లేదా వచ్చే వారం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

**సాంకేతిక ఆధారాలే కీలకం**

కేవలం రాజకీయ ఆరోపణలకే పరిమితం కాకుండా, ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లుగా నిరూపించే బలమైన సాంకేతిక ఆధారాలను సిట్ సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక డేటా డిలీట్ చేసినా, విదేశీ నిపుణుల సహాయంతో దాన్ని రికవరీ చేసినట్లు చెబుతున్నారు. ఈ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు మాస్టర్ మైండ్ ఎవరు? ఎవరి ఆదేశాల మేరకు విపక్ష నేతల ఫోన్లు రికార్డ్ అయ్యాయి? అనే ప్రశ్నలకు సమాధానం కేసీఆర్ విచారణతోనే కొలిక్కి వస్తుందని పోలీసులు నోటీసులు జారీ చేసే అవకాశాలు ఉన్నాయి.

**బీఆర్ఎస్ ఆందోళన - రాజకీయ సెగ**

కేసీఆర్‌కు నోటీసులు అందవచ్చనే వార్తలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిని ముందస్తుగానే పసిగట్టిన పార్టీ అగ్రనేతలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎదురుదాడి పెంచారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు అని, హామీల వైఫల్యం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ పేరును తెరపైకి తెస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఒకవేళ కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిస్తే, అది తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కానుంది. అటు న్యాయపరంగా ఎదుర్కోవడంతో పాటు, ఇటు ప్రజల్లోకి వెళ్లి సానుభూతి పొందేందుకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. సజ్జనార్ నేతృత్వంలోని విచారణ వేగం చూస్తుంటే, వచ్చే కొద్ది రోజుల్లో మరిన్ని సంచలనాలు బయటపడటం ఖాయంగా కనిపిస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ప్రాజెక్టుల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయాలి

- **పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలి**
- **ఎస్.ఎల్.బి.సి టన్నెల్ పూర్తికై ప్రత్యేక విభాగం**
- **తుమ్మిడిహట్టి బ్యారేజ్ డిపిఆర్ తయారీకై వేగవంతంగా సర్వేలు,అధ్యయనం**
- **కాళేశ్వరం పునరుద్ధరణ డిజైన్లు నెలలోపు పూర్తి**
- **నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలకై పర్యావరణ అనుమతులకు ఒత్తిడి పెంచాలి**
- **పూడిక తీత పనులకు ప్రాధాన్యం**
- **ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**



రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు శరవేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షలు నిర్వహిస్తూ... పనుల వేగవంతానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను కొనసాగించడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో టన్నెల్ లో చిక్కుకున్న టన్నెల్ బోరింగ్ మెషీన్ శకలాలను పూర్తిగా తొలగించామన్న ఆయన ప్రస్తుతం టన్నెల్ లో రైలు ట్రాక్ సహాయంతో మరమ్మతులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రాజెక్టుల పనుల్లో నిబంధనలు పాటిస్తూనే నాణ్యతా ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతిపై బుధవారం హైదరాబాద్ లోని సచివాలయంలో నీటిపారుదల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి సరిపడా నిధుల కేటాయింపును సీఎం రేవంత్ రెడ్డి అంగీకరించిన నేపథ్యంలో పనులు యుద్ధప్రాతి పదికన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. నిర్మాణాల విషయంలో అధికారులు బాద్యయితంగా ప్రవర్తించాలనీ ఎక్కడైన అలక్ష్యం ప్రదర్శిస్తే ఏ మాత్రం ఉపేక్షించ బోదని హెచ్చరించారు. తుమ్మిడిహట్టి వద్ద నిర్మించ తల పెట్టిన బ్యారేజ్ కు సంబంధించిన డి.పి.ఆర్ తయారీ కోసం పూర్తి స్థాయిలో సర్వేలు,పరిశోధనలు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. బ్యారేజ్ ప్రాంతంలో అవసరమైన 73 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో టోపోగ్రాఫికల్ సర్వే పూర్తిఅయిందనీ దానితో పాటు 85 కిలోమీటర్ల కాలువ సర్వేను కుడా పూర్తి చేశామన్నారు. అదనంగా వార్ధ, వైన్ గంగా నదులకు ఇరువైపులా క్రాస్‌సెక్షన్ లెవల్స్ సర్వే పూర్తిన నేపథ్యంలో డి.పి.ఆర్ లకు తుదిరూపం ఇచ్చేందుకు కసరత్తు వేగంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన బ్యారేజ్ లకు సంబంధించిన పూణేకు చెందిన సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ మెడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ లపై సైట్ తనిఖీ నివేదికతో పాటు పనులకు సంబంధించిన ప్రణాళికాలు సమర్పించిందని ఆయన వివరించారు. బుధవారం మెడిగడ్డ బ్యారేజ్ వద్ద ముగ్గురు సభ్యులతో కూడిన బృందం అధ్యయనం ప్రారంభించగా మరో ఇద్దరు సభ్యులు బోర్ హోల్ ప్రాంతాలను పరిశీలిస్టిన్నట్లు ఆయన తెలిపారు.అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ ల వద్ద పరిశీలన పనులు ఈ నెల 22 న ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. ఈ మూడు బ్యారేజ్ ల పునరుద్ధరణ డిజైన్లు నెల వ్యవధిలో రూపొందించాలని ఆయన అధికారులకు చెప్పారు. నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి పర్యావరణ అనుమతులు పొందేందుకు మరింత ఒత్తిడిని పెంచాలన్నారు. పర్యావరణ అనుమతులకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన ఆదేశాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే విషయాన్ని కేంద్ర జలశక్తి మంత్రి దృష్టికి ఇప్పటికే తీసుకొచ్చామన్నారు. సీఎంతో చర్చించిన తర్వాత ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. అన్నింటికీ మించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టుల్లో మట్టి,ఇసుక మెటలతో పుడుకు పోయాయని దానితో నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి ప్రాజెక్టుల్లో పూడిక తీత పనులకు శ్రీకారం చుట్టిందని ఆయన చెప్పారు. మట్టి,ఇసుక మెటలతో నిండి పోయినందున పంజాబ్ రాష్ట్రంలోనీ ప్రాజెక్టులలో నీటి సామర్థ్యం తగ్గిన వైనాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రత్యేకంగా రాష్ట్రంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టును ప్రస్తావిస్తూ వరుసగా సంభవిస్తున్న వరదలతో మట్టి,ఇసుక వచ్చి చేరడంతో 112 టి.యం.సి ల సామర్థ్యం కాస్త 90 టి.యం.సి లకు పడిపోయిందన్నారు.ఈ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తోసుకోవలసిన ఆవశ్యకతను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు వివరించారు.

# హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్..?

**మొదటిపేజీ తరువాయి**



హరీష్ రావు ఫోన్ ను కూడా గత ప్రభుత్వం ట్యాప్ చేసిందంటూ సిట్ లీక్స్ సంచలనం రేపుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న విషయాలు, సిట్ లీక్స్ ప్రచారం తారా స్దాయికి చేరుతున్నాయి. తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును సిట్ విచారించిన విషయం తెలిసిందే. ఆ ఎనిమిది గంటల విచారణ ముగిశాక మీడియా సమావేశంలో సిట్ అధికారులపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలకనేత హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. హరీష్ మాట్లడిన కొద్దిసేపటికే సిట్ పత్రికా ప్రకటన పేరుతో అవాస్తవాలు నమ్మొద్దంటూ సజ్జనార్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇలా ఒక్క విచారణ వంద అనుమానాలు,మరెన్నో ప్రశ్నలు అన్నట్లుగా హరీష్ రావు విచారణ ముగిసింది. ఇదిలా ఉంటే తాజాగా సిట్ లీక్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి.

**మీ ఫోన్ ట్యాపింగ్.. సిట్ లీకు**

సోమవారం సిట్ విచారణ సందర్భంగా హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు, సిట్ వివరణలకు సంబంధం లేకుండా సరికొత్త వివాదం తెరపైకి తెచ్చాయి సిట్ లీక్స్. ఈ లీకులు ఎవరు చేశారు. ఎందుకు చేశారు. వాస్తవాలేంటి అనే సందేహాలు కాసేపు ప్రక్కన పెడితే. ఇంతకీ ఆ లీకుల్లో చెప్పిన విషయాలు కారు పార్టీలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. విచారణ సందర్భంగా నిన్న హరీష్ రావు ఫోన్ ట్యాప్ అయ్యిందనే విషయాన్ని సిట్ అధికారులు హరీష్ రావుకు చెప్పడంతో ఆయన ఒక్కసారిగా షాక్ అయినట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. దీంతో తమ ప్రభుత్వంలో నా ఫోన్ ట్యాప్ అవ్వడమేంటి అంటూ సిట్ అధికారుల ముందు ఆశ్చర్యం వ్యక్తం చేశారని అంటున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల తరువాత నుండి కొన్ని నెలలపాటు హరీష్ రావు ఫోన్ ట్యాప్ అయినట్లు చెప్పినట్లు టాక్. ఎప్పుడైతే తన ఫోన్ ట్యాప్ అయ్యిందని సిట్ అధికారులు చెప్పారో అప్పటి నుండి అధికారులు అడుగుతున్న ప్రతీ ప్రశ్నను పేపర్ పై హరీశ్ రావు రాసుకున్నట్లు తెలుస్తోంది. తన ఫోన్ ట్యాప్ అయినట్లు మీరే కావాలని సృష్టిస్తున్నారా అంటూ సిట్ అధికారులను హరీష్ రావు తిరిగి ప్రశ్నించినట్లు టాక్. ఏ రోజు, ఏ టైమ్ లో తన ఫోన్ ట్యాప్ అయ్యిందో ఆధారాలతో సహా హరీష్ రావుకు వివరించిన అధికారులు, మీకు తప్పుడు సమాచారం చెప్పాల్సిన అవసరం మాకు లేదంటూ సమాధనామిచ్చారని సమాచారం. ఒక్క హరీష్ రావు ఫోన్ మాత్రమే కాదు,తన అనుచరుల ఫోన్లు కూడా గత ప్రభుత్వంలో ట్యాప్ చేసినట్లుగా సిట్ అధికారులు హరీష్ రావుకు ఆధారాలతో సహా వివరించినట్లుగా సిట్ లిక్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

# హరీష్ రావు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**మొదటిపేజీ తరువాయి**



విచారణకు పిలుస్తున్న విషయాన్ని తెలుసుకున్న వెంటనే హరీశ్ రావు తెలంగాణ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సిట్ విచారణను పక్కదారి పట్టించేందుకే ఆయన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిజంగా ఏం జరిగిందో తెలంగాణ సమాజానికి తెలియజెప్పేందుకే సిట్ దర్యాప్తు కొనసాగుతోందని కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే విచారణలో బయటపడే నిజాలను దాచిపెట్టేందుకు బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సృజన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కాంట్రాక్టులు కట్టబెట్టారని హరీశ్ రావు, కేటీఆర్ ఆరోపించడం సరికాదన్నారు. సృజన్ రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి అల్లుడని, గతంలో తన అల్లుడిని ఎందుకు బద్నాం చేస్తున్నారని ఆయనే ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో కూడా సృజన్ రెడ్డి సహా పలువురికి కాంట్రాక్టులు దక్కాయని తెలిపారు. రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేతల మాదిరిగా దోచుకునే ఆలోచన లేదన్నారు.

సింగరేణిలో నిజానిజాలు తేలాల్సిన అవసరం ఉందని, లోక్‌సభ సభ్యుడిగా ఈ అంశంపై కేంద్రానికి లేఖ రాస్తానని చెప్పారు. గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డికి కేటీఆర్, హరీశ్ రావుతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని కూడా వ్యాఖ్యానించారు. హిల్ట్ పాలసీపై రాష్ట్ర ప్రభుత్వం కేవలం చర్చ మాత్రమే చేసిందని, అందులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రూ.5 లక్షల కోట్ల అవినీతి అంటూ కేటీఆర్, హరీశ్ రావు హడావుడి చేయడం రాజకీయ ప్రయోజనాల కోసమేనన్నారు. సొంత ఇంటి అల్లుడి ఫోన్ ట్యాప్ చేశారని మాజీ ఎమ్మెల్సీ కవిత స్వయంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అధికార దుర్వినియోగం ఒక్కొక్కటిగా బయట పడుతుండటంతో ఆ పార్టీ నేతలు తట్టుకోలేక ఇలాంటి ఆరోపణలకు పాల్పడుతున్నారని చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

# జాతీయ రహదారిపై బ్లాక్‌స్పాట్ల ను పరిశీలించిన ఎస్పీ.

- **ప్రమాదాల నివారణకు స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశం. జిల్లా ఎస్పీ సునిత రెడ్డి.**

**వనపర్తి,జనవరి 21 (ప్రజాస్వరం):**



జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు బ్లాక్‌స్పాట్లను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యవసరమని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలోని 44వ జాతీయ రహదారిపై ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. పెద్దమందడి, కొత్తకోట, పెబ్బేరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలోఉన్నబ్లాక్‌స్పాట్లనుఎస్పీ సందర్శించిపరిస్థితులనుక్షుణ్ణంగాపరిశీలించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ...జాతీయరహదారులపైనిర్లక్ష్యపు డ్రైవింగ్,వేగం,స్పష్టతలేని రోడ్డుసూచనలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. ప్రమాద ప్రాంతాల్లో స్పష్టమైన సూచిక బోర్డులు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను సామాజిక బాధ్యతగా భావిస్తూ 'అరైవ్-అలైవ్' లక్ష్యాలను పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర రావు, డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ, వనపర్తి ఆర్టీఓ సైదులు, కొత్తకోట ఎస్సై ఆనంద్, పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డి, పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి, అల్లంపూర్ టోల్ ప్లాజా ప్రాజెక్టు అధికారి ప్రసాద్ రావు,మేనేజర్ బాలచందర్,అడ్డాకల్ టోల్ ప్లాజా మేనేజర్లు కార్తికేయన్, కిషోర్ రెడ్డి, రఘునందన్ గౌడు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, రోడ్డు రవాణాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది మీ అజ్ఞానమా? లేక చీకటి ఒప్పందమా..?

**మొదటిపేజీ తరువాయి**

గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వైఖరిని తప్పుబడుతూ, సీఎం రేవంత్ రెడ్డితో బీజేపీకి చీకటి ఒప్పందం ఉందేమోనని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బావమరిదికి అక్రమంగా టెండర్ కట్టబెట్టేందుకే దేశంలో ఎక్కడా లేని 'సైట్ విజిట్' నిబంధనను కొత్తగా చేర్చారని కేటీఆర్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో మైనస్ 20 శాతానికి ఖరారైన టెండర్లను రద్దు చేసి, ఇప్పుడు దాదాపు 10 శాతం ప్లస్‌కు కాంట్రాక్టులు అప్పగించడం దారుణమని విమర్శించారు. ఈ కుంభకోణంలో ప్రధాన దోషే ముందుకొచ్చి సీబీఐ విచారణ కోరాలని కేంద్రమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. "పట్టపగలు దోపిడీ చేసిన దొంగే స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి విచారణ జరపమని కోరతాడా?" అని నిలదీశారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఇంత భారీ అవినీతి జరుగుతున్నా ప్రేక్షకపాత్ర వహించడంపై కేటీఆర్ మండిపడ్డారు. ఇది కిషన్ రెడ్డి అజ్ఞానమా లేక కాంగ్రెస్‌తో కుమ్మక్కా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని నష్టాల్లోకి నెట్టి, ఆ తర్వాత సంస్థను ప్రైవేటీకరించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు.

ఈ స్కామ్‌పై విచారణ జరపాలని సింగరేణి కార్మికులు 'జంగ్ సైరన్' మోగించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు కొంగుబంగారమైన సింగరేణిని కాంగ్రెస్, బీజేపీల నుంచి కాపాడే వరకు కార్మికులతో కలిసి తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.





# రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ

**• జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, జనవరి 21(ప్రజా స్వరం) :** ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ పరికరాలను రైతులు పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వ్యవసాయ పరికరాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న 43 మంది రైతులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా రొటావేటర్, కల్టివేటర్, తైవాన్ స్ప్రేయర్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించడం జరుగుతుందని, రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయానికి వాడుకునే పరికరాల కొనుగోలుకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలతో పాటు పిచికారి యంత్రాలను కూడా అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన రైతులు వ్యవసాయ పరికరాల నిమిత్తం దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా చిన్న సన్నకారు రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, జిల్లా ఉద్యానవన అధికారి సత్తార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, అంజయ్య, విజయ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వడి..
# ప్రజల పక్షాన నిలబడుతా

## 14వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా మామిళ్ల రేణుక నాగులు

**గజ్వేల్, జనవరి 21 (ప్రజాస్వరం) :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి నాయకులు మామిళ్ల రేణుక నాగు ముదిరాజ్ ఆధ్వర్యంలో, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ కుడికాల రాములు, సహ ఇంచార్జ్ తోకల లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. 14వ వార్డు బూత్ అధ్యక్షులు తుప్పటి నరేష్ అధ్యక్షతన పార్టీ నాయకులు వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా మామిళ్ల రేణుక నాగు ముదిరాజ్ మాట్లాడుతూ తనకు ఎలాంటి పదవులు లేకపోయినప్పటికీ, ప్రజా సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం బిజెపి పార్టీకి మద్దతు తెలపాలని, రాబోయే ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# పేదల పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



**తాండూరు,జనవరి 21(ప్రజా స్వరం) :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దెముల్ మండలం కందనెల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకానికి మద్దతుగా, వీబీ జీరాంజీ పథకానికి వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో , తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2005 లో యూపీ ఏ చైర్పర్సన్ సోనియాగాంధీ , అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారు పేదరికాన్ని తగ్గించడానికి, పేదల సంక్షేమం కోసం, పేదలు రెండు పూటల అన్నం తినాలనే ఉద్దేశంతో, బొంబాయి వలసలు తగ్గించడానికి 100% కేంద్ర నిధులతో ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. మన ఉమ్మడి జిల్లాలో చేవెళ్ల లోని ఆలూరు దగ్గర ఈ పథకాన్ని ప్రారంభించారు. ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం పేదలకు వ్యతిరేకంగా పథకాన్ని నిర్వీర్యం చేయాలనే మహాత్మా గాంధీ గారి పేరుతో ఉన్న చట్టాన్ని మార్చి జీ రామ్ జీ చట్టాన్ని తీసుకు వచ్చింది అని విమర్శించారు. 2020 కోవిడ్ వచ్చిన సమయంలో దేశంలో అన్ని పరిశ్రమలు మూతపడ్డ సమయంలో పల్లెల్లో ప్రజలకు ఉపాధి కల్పించింది పథకం. 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్న పథకాన్ని 40% రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని పెట్టి పథకానికి తూట్లు పొడుస్తుంది బీజేపీ ప్రభుత్వం అని అన్నారు.

**పెదోన్ని కొట్టి పెద్దలకు పెడుతుంది బీజేపీ...**

పేదోడి కోసం కాంగ్రెస్ పని చేస్తుంది, పెద్దోడి కోసం బీజేపీ కష్టపడుతోంది. రైతు వ్యతిరేకంగా తెచ్చిన రైతు నల్ల చట్టాలు ఏ విధంగా ఐతే రద్దు చేశారో అదేవిధంగా గ్రామీణ పేదలకు వ్యతిరేకంగా ఉన్న జీ రామ్ జీ చట్టాన్ని కూడా తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం. చట్టాన్ని రద్దు చేసేంత వరకు పోరాటం చేద్దాం అని అన్నారు. గ్రామ సభల్లో ఈ పథకాన్ని రద్దు చేయాలని తీర్మానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్ గ, పెద్దేముల్ మండల ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్, నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడిగా కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట, జనవరి 21 (ప్రజాస్వరం)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను సమర్థవంతంగా సిద్ధం చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు. రామాయంపేట పట్టణంలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలుర లో టెన్త్ క్లాస్ ప్రత్యేక తరగతులను కలెక్టర్ పరిశీలించారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే లక్ష్యంతో, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి అదనపు తరగతులు నిర్వహించలని తెలిపారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ వల్ల నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల బోధన శైలిని పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పెట్టాలని ఆదేశించడం జరిగిందని అన్నారు.ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ఆధారంగానే టికెట్లు డిసైడ్ చేస్తాం

- మ్యాచ్ ఫిక్సింగ్ లకు పాల్పడితే శాశ్వతంగా సస్పెండ్
- అభ్యర్థులను గెలిపించే భాధ్యత కాంగ్రెస్ క్యాడర్ దే
- కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం
- నాలుగు మున్సిపాలిటీ ల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు



మెదక్, జనవరి 21 (ప్రజా స్వరం) : మున్సిపల్ ఎన్నికల్లో సర్వే ఆధారంగానే అభ్యర్థులకు టికెట్లు డిసైడ్ చేస్తామని, ఇప్పటికే ఒకసారి సర్వే పూర్తి అయిందని, ఇంకా సర్వేలు నిర్వహిస్తున్నామని మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనం పల్లి హన్మంత్ రావు స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నుంచి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో కలిసి బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత్ రావు మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ లపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మ్యాచ్ ఫిక్సింగ్ లకు పాల్పడితే పార్టీ నుంచి శాశ్వతంగా తొలగిస్తామని హెచ్చరించారు. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులుంటే ఈ రోజు పార్టీలో చేరిన టికెట్లు ఇస్తామన్నారు. టికెట్లు రాని సీనియర్లు ఆందోళన చెందవద్దని, వారికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామన్నారు. మంచి మెజార్టీ తో గెలిస్తే సీఎం తో మాట్లాడి మరిన్ని నామినేటెడ్ పోస్టులు తీసుకవస్తానన్నారు. అభ్యర్థులను గెలిపించే భాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్నికలు అయ్యే లోపు ఇతర పార్టీల నేతలతో మాట్లాడవద్దని సూచించారు. కాంగ్రెస్ దెబ్బకు హరీష్ రావ్ మెదక్ వైపు తొంగి చూడవద్దని, ఆ దిశగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రెండేళ్లలో మెదక్ నియోజక వర్గ అభివృద్ధి కి వందలాది కోట్ల రూపాయల నిధులు తెచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరువతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ ఇటీవల మెదక్ మున్సిపాలిటీకి రూ 85 కోట్లు అభివృద్ధి పనుల నిమిత్తం తీసుకొచ్చారన్నారు. ఏడుపాయల కు 35 కోట్లు, మెదక్ చర్చి కి రూ 30 కోట్లు తెచ్చామని పనులు సైతం జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మున్సిపల్ మాజీ చైర్మన్ తోడుపు నూరి చంద్రపాల్, గూడూరి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్,సీనియర్ నాయకులు మ్యాడం బాలకృష్ణ, రాగి అశోక్,బొజ్జ పవన్, అరుణార్తి వెంకట రమణ,ఉప్పల రాజేష్ ముత్యాంగౌడ్, మున్నా, అఫ్జల్, దుర్గ ప్రసాద్,శంకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్,దయా సాగర్, మధు, దేవులా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి భవనానికి వాటర్ కూలర్ విరాళం



గుమ్మడిదల, జనవరి 21(ప్రజా స్వరం) : మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుమ్మడిదల శ్రీ శక్తి భవనంలో మహిళల కోసం వాటర్ కూలర్ ఏర్పాటు చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ తన తల్లి చెన్నంశెట్టి నాగలక్ష్మి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీ తో పాటు మండలంలోని ఇతర గ్రామాల నుంచి శ్రీ శక్తి భవనానికి వచ్చే మహిళలకు ఉపయోగపడే విధంగా ఈ వాటర్ కూలర్‌ను అందజేశారు. కార్యక్రమంలో గుమ్మడిదల ప్రాంతానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో క్యాలెండర్ ఆవిష్కరణ



గజ్వేల్, జనవరి 21 (ప్రజాస్వరం) : సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో తెలంగాణ మెడికల్ మరియు హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ హాజరయ్యారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ అన్నపూర్ణ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, స్వామి, నవీన్, భాను, కమలాకర్, మధు, శ్రీనివాస్, హుస్సేన్, దేవేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సరస్వతి మాత గౌతమ బుద్ధుడి, విగ్రహాలను ఆవిష్కరణ





చిన్న శంకరంపేట, జనవరి 21 (ప్రజా స్వరం) : చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 2003 సంవత్సరపు 10వ తరగతి పూర్వ విద్యార్థులు బిపేట సిద్ధిరాములతో పాటు వారి సహచర విద్యార్థుల ఆర్థిక సహాయం సుమారు 3 లక్షల రూపాయల వ్యయం తో ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహం, గౌతమ బుద్ధుని విగ్రహం, సభా వేదిక, నూటనలభై కుర్చీలను ఏర్పాటు చేశారు, ఏర్పాటు చేసిన విగ్రహాలను నేడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు, ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి విజయ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సర్పంచ్ చిలుక నాగరాజు మండల విద్యాధికారి పుష్పవేని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డిలతో కలిసి వాటిని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, వచ్చిన అతిథులను 2002 2003, 10వ తరగతి విద్యార్థులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి విజయతోపాటు అతిథులు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సేవ చేసే చేతులు మిన్న అన్న విధంగా 2002 2003 సంబంధించిన పూర్వ విద్యార్థులు 21 మంది పాఠశాల అభివృద్ధి కోసం డబ్బులను కేటాయించి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా అభినందనీయమని పాఠశాల అభివృద్ధి కోసం ప్రధానోపాధ్యాయుడు చేసిన కృషి మరువలేనిదని వారన్నారు గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఈ సంవత్సరం కూడా రాష్ట్రస్థాయిలో ర్యాంకు వచ్చే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ పాఠశాలలో చదువుకున్న 21 మంది విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించడం చాలా గొప్ప విషయమని వృత్తిరీత్యా ఎక్కడో ఉన్న తాము చదువుకున్న పాఠశాలను గుర్తించుకొని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని వారన్నారు వీరిని ఆదర్శంగా తీసుకొని ఇప్పుడు చదువుకునే విద్యార్థులు సైతం మంచి ఉన్నత స్థాయికి ఎదిగి వారు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ మండల విద్యాధికారి పుష్పవేని, తూప్రాన్ మండల విద్యాధికారి సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ నాగరాజు, ఉపసర్పంచ్ మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి, 2002 2003 10వ తరగతి విద్యార్థులు సిద్ధిరాములు, అక్బర్, రంజిత్, వేణు, అశోక్, జ్యోత్స్నాశ్రీ, యాదగిరి, దివ్యశ్రీ,సుచిత్ర, ముబీనా బేగం, కృష్ణ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



- డీఎస్పీ నరేందర్ గౌడ్

రామాయంపేట, (ప్రజాస్వరం) : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. రామాయంపేట పోలీస్ స్టేషన్ లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.. తూప్రాన్ పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని 12 పోలీస్ స్టేషన్లో పరిధిలో గత ఏడాదిలో 408 రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు తెలిపారు. ఈ ప్రమాదాలలో 185 మంది మృతి చెందారని, 417 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారని తెలిపారు. డివిజన్ పరిధిలో అత్యధికంగా చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 68 రోడ్డు ప్రమాదాలు కాగా 35 మంది మృతి చెందారని, రామాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 60 రోడ్డు ప్రమాదాలు జరగగా 22 మంది మృతి చెందినట్లు పేర్కొన్నారు. తూప్రాన్ లో 46 రోడ్డు ప్రమాదాలు కాగా 18 మంది మృతి చెందారని, శివంపేటలో 17 రోడ్డు ప్రమాదాలకు పదిమంది మృతి చెందినట్లు తెలిపారు, వెల్దుర్తిలో 11 రోడ్డు ప్రమాదాలకు ఇద్దరు మృతి చెందారని, మనోహరాబాద్ పిఎస్ పరిధిలో 37 రోడ్డు ప్రమాదాలు కాగా 12 మంది మృతి చెందారని, చిన్న శంకరంపేట పిఎస్ పరిధిలో 19 రోడ్డు ప్రమాదాలు జరగక 11 మంది మృతి చెందారని, నార్సింగిలో 28 రోడ్డు ప్రమాదాలు జరగగా 14 మంది చనిపోయారని, నిజాంపేటలో 11 రోడ్డు ప్రమాదాలకు ఇద్దరు మృతిచెందగా, నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 62 రోడ్డు ప్రమాదాలు జరగక 34 మంది మృతి చెందినట్లు తెలిపారు, కౌడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 42 రోడ్డు ప్రమాదాలు జరగక 20 మంది మృతి చెందారని, చిలిపి చెడ్ మండలంలో ఏడు రోడ్డు ప్రమాదాలు జరగక ఐదుగురు మృత్యువాత పడ్డారని తెలిపారు. తరచు రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది మృతి చెందుతున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని. తరచు వాహనాల తనిఖీ చేసి రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్ గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సై బాలరాజు పాల్గొన్నారు.

## అవగాహన తోనే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట

- ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి
- చిన్న లోపాలతో కుంభానికే నష్టం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జనవరి 21 (ప్రజా స్వరం) : రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే కార్యక్రమాన్ని మెదక్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్టీవో వెంకట స్వామి, ఇ ఇ వేణు, డీఎస్పీ ప్రసన్న కుమారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాల అవగాహన ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపరదన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో 4 వ స్థానంలో ఉన్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల్లో మొదటి స్థానంలో ఉండటం ఆందోళనకారం అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఎన్నో సంవత్సరాలుగా వారోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రమాదాలు తగ్గడం లేదని పేర్కొన్నారు. అందుకే నెల రోజుల పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీ ద్వారా తల్లిదండ్రులకు కూడా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులను సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ నడిచేటప్పుడు, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మోటారు సైకిళ్ల ద్వారానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకొని మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. సక్రమంగా వెళ్లకపోవడం, అశ్రద్ధ, సెల్ ఫోన్ మాట్లాడుతూ నడవడం, వాహనం నడపడం, జిగ్ జాగ్‌గా వెళ్లడం, అతివేగం వంటి కారణాల వల్ల వాహనం నడిపే సమయంలో ధ్యాస లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులచే రోడ్డు భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**రామాయంపేట, జనవరి 21( ప్రజాస్వరం) :**



గ్రామాలను పట్టణాలుగా తీర్చిదిద్దడం కోసమే కేంద్ర ప్రభుత్వం వి బి జి రాంజీ గ్యారెంటీ రోజ్ గార్ పథకం పథకంలో మార్పులు తీసుకువచ్చిందని, ఈ పథకంలో సలహాలు సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ధర్నాల పేరుతో డ్రామాలు చేస్తుందని ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీ రఘునందన్ రావు బుధవారం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు, అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వారి విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు.. ఇంగ్లీష్, తెలుగు, గణితం, సామాన్య శాస్త్రంలో విద్యార్థుల కు ప్రశ్నలు వేస్తే ఒక్కరు కూడా సరైన సమాధానం చెప్పకపోవడంతో ఉపాధ్యాయుల పై అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులపై శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. వి బి జి రామ్ జి గ్యారెంటీ రోజ్ గార్ పథకం లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను ప్రజలకు వివరించారు. గ్రామాలలో పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, మహిళా సంఘాల భవనాలు, రైతులకు గిడ్డంగుల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం 12,000 కోట్లు విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని,మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.







## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**దౌల్తాబాద్ జనవరి 21( ప్రజా స్వరం) :**

దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత భావనను పెంపొందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు మాట్లాడుతూ, స్వయంపరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థుల్లో పరిపాలనా నైపుణ్యాలు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతుందన్నారు. చిన్న వయసులోనే బాధ్యతలను స్వీకరించడం ద్వారా భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదుగుతారని ఆయన తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ తో పాటు చదువులో కూడా ప్రతిభ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషిస్తూ తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని స్వయంపరిపాలన దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిని కలిసిన మండల నాయకులు



- గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని మంత్రి హామీ

**దౌల్తాబాద్, జనవరి 2 (ప్రజాస్వరం) :**

మండల పరిధిలోని పలు గ్రామాలకు అవసరమైన అభివృద్ధి నిధుల కేటాయింపులపై జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్ సోమాజిగూడలో మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం తగిన నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన మేరకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, మాచిన్‌పల్లి సర్పంచ్ నాగరాజు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తదితరులున్నారు.



## తూప్రాన్ ఎసైగా గంగారాజు బాధ్యతల స్వీకారణ

**తూప్రాన్, జనవరి 21(ప్రజా స్వరం) :**

తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (SHO)గా బుధవారం సాయంత్రం గంగారాజు బాధ్యతలు స్వీకరించారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటం ప్రధాన బాధ్యతగా అన్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలియజేశారు రోడ్డు ప్రమాదాల నివారణ, ఆస్తి నేరాల నియంత్రణ, మహిళలు మరియు బలహీన వర్గాల రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాము. రాబోయే ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహించడానికి ప్రజల సహకారం అత్యంత అవసరం. పోలీస్ శాఖకు



తూప్రాన్ ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని ఎసై గంగారాజు కోరుతున్నారు

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేతలు



**జిన్నారం, జనవరి 21(ప్రజా స్వరం) :**

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జంగంపేట్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు స్వప్న గోవర్ధన్ రెడ్డి, నాగమణి, ఈశ్వరయ్య, రాములమ్మ మరియు అనుచరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. స్థానికంగా కాంగ్రెస్ పార్టీలో బలం పెరుగుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# అనుమతులకు విరుద్ధంగా గోడలు, గేటు ఏర్పాటు







- డీల్పీఓ యాదయ్య

**నార్సింగి, జనవరి 21 (ప్రజా స్వరం ) :**

నార్సింగి మండలం శంఖాపూర్ గ్రామంలోని శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ వారి వెంచర్ లో అనుమతులకు విరుద్ధంగా గోడలు, గేటు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు పెడుతున్న విషయం తెలుసుకున్న డీల్పీఓ యాదయ్య స్పందించారు. నోటీసు లో ఇచ్చిన గడువు దాటినా చర్యలు తీసుకోకపోవడం పై స్థానిక విలేఖరులు డీపీఓ యాదయ్య ను సంప్రదించగా ఈ వారంలో క్షేత్ర స్థాయి లో పర్యటించి విచారణ చేస్తానని అన్నారు. అన్న మాట ప్రకారం బుధవారం వెంచర్ ను సందర్శించి విచారణ చేపట్టారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ వెంచర్ లో గోడలు, గేటు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు డీపీఓ యాదయ్య ఆదేశాల మేరకు విచారణ చేపట్టారని తెలిపారు. వెంచర్ లో గేటు, చుట్టూ గోడలు ఏర్పాటు చేసిన విధానాన్ని పరిశీలించానని, ఫిర్యాదు చేసిన రైతుల తో మాట్లాడి వారి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని అన్నారు. సందర్శన పై ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఎంపీఓ అంజి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మౌనిక, స్థానిక రైతులు, ప్రజలు పాల్గొన్నారు. కొసమెరుపు : ఫిర్యాదు అందిన వెంచర్ నక్షా కు బదులు ఇతర వెంచర్ నక్షా ను డీ ఎల్పీ ఓ కు పరిశీలన కోసం పంపగా క్షేత్ర స్థాయిలో నక్షా సరిపోలక పోవడం తో అనుమానం వచ్చి పంచాయతీ కార్యదర్శి ని ప్రశ్నించగా నక్షా పంపడంలో తప్పు జరిగిందని జవాబు ఇచ్చారు. కనీస అవగాహన లేకుండా కార్యదర్శి ప్రవర్తించడం పట్ల అక్కడ ఉన్న రైతులు ప్రజలు విస్మయం చెందారు. డీఎల్పీఓ సమక్షంలోనే రైతులు పంచాయతీ కార్యదర్శి మౌనిక వెంచర్ నిర్వహుల పక్షాన ప్రవర్తిస్తున్నారని, వారికే వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం

- కవితను వేధించిన నేతలకు తగిన బుద్ధి చెప్తాం
- బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై దర్యాప్తు జరపాలి
- బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల చైతన్యం తమ లక్ష్యం
- జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

**గజ్వేల్ జనవరి 21 (ప్రజాస్వరం) :**



రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను వేధించిన ప్రతి ఒక్కరికీ తగిన బుద్ధి చెప్తామని, అలాగే ఇందుకు సహకరించిన నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను చైతన్యం చేస్తూ వారికి జరుగుతున్న అన్యాయాలను వివరిస్తామని తెలిపారు. చీకటి ఒప్పందాలతో ముందుకు వెళుతున్న కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలను కనుమరుగు చేయడమే తమ లక్ష్యం కాగా, త్వరలోనే పార్టీ స్థాపనతో సత్తా చాటుతామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపిలకు దీటుగా జాగృతి ఎదుగుతున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు జరపాలని, అవినీతి సొమ్మును కక్కించాలని డిమాండ్ చేశారు. ప్రతి శాఖలో అవినీతి చోటు చేసుకోగా, ఒక్కొక్కటిగా బయటపడుతున్నప్పటికీ చీకటి ఒప్పందంతో బిఆర్ఎస్ నేతలను సీఎం రేవంత్ రెడ్డి కాపాడుతున్నట్లు తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి లక్షల కోట్లను దారి మళ్లించగా, ఆ డబ్బుతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వివరించారు.



# తూప్రాన్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం

## గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

**తూప్రాన్ జనవరి 21 (ప్రజాస్వరం) :**

తూప్రాన్ మున్సిపాలిటీ మెజార్టీ స్థానాలు గెలుచుకొని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కైవసం చేసుకుంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.. బుధవారం తూప్రాన్ లో గడపగడపకు కాంగ్రెస్ ఇంటింటికి కాంగ్రెస్ అనే నినాదంతో తూప్రాన్ లోని 16 వార్డులలో జిల్లా అధ్యక్షురాలు అంక్షా రెడ్డి ఇంచార్జ్ నర్సారెడ్డి రాష్ట్ర నాయకులు ఎలక్షన్ రెడ్డి తో కలసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు 3. 4.5. 6.12. 13. 14. 16.వార్డులలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో డీజే సౌండ్లతో భారీ ప్రచారాన్ని నిర్వహించారు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్నా కౌన్సిలర్ లు అందరు చైర్మన్ పదవి అభ్యర్థులే హైకామాండ్ ఏ అభ్యర్థి పేరు చైర్మన్ అనేది నిర్ణయం తీసుకొని చెప్తాము అన్నారు గజ్వేల్ ఎమ్మెల్యే గా గెలిచి 12 సంవత్సరాలనుండి తూప్రాన్ కు ఒక్కసారి వచ్చారాని బి ఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ కుటుంబం లోనే కలహాలు తో ఇక్కిరిబిక్కిరి అవుతున్నారు అని ఆయన అన్నారు ఫామ్ హౌస్ నుండి రాని కేసీఆర్ దుకాణం మూసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాచారం దేవాలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు మామిండ్ల కృష్ణ కొడిప్యాక నారాయణ గుప్తా నందాల శ్రీనివాస్ దుర్గం నాగేష్ దీపక్ రెడ్డి చిన్న నాగరాజుగౌడ్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన సత్యనారాయణ



**తూప్రాన్ జనవరి 21 (ప్రజా స్వరం) :**

తూప్రాన్ మున్సిపాలిటీలోని 13వ వార్డులో అర్కలి సత్యనారాయణ ముదిరాజ్ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు 13వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా నంద్యాల రాధిక శ్రీనివాస్ లను గెలిపించుకోవాలని వారికి సూచించారు నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డులో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోచెలిమెల మహేష్ యాదగిరి సిద్ధిరాములు షరీఫ్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# పోటీ ఉన్న స్థానాలపై సర్వేలు నిర్వహిస్తున్నాం



- **గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

**తూప్రాన్, జనవరి 21( ప్రజా స్వరం) :**

తూప్రాన్ మున్సిపాలిటీలోని 16 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు ఒక్కచోట ఇద్దరు. ముగ్గురు ఉన్నారని అందరిని సమన్వయం చేసిఅభ్యర్థుల ప్రకటన ఉంటుంది అని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తుంకుంట నర్సారెడ్డి అన్నారు 2.3.4.7.10.12.15.16 వార్డుల లో అభ్యర్థులు పోటీ చేయడానికి పోటీ పడుతున్నారని వారి పేర్లను పరిశీలనాలోకి తీసుకొని సర్వే చేస్తున్నట్లు ఎవరు గెలిచే అవకాశం ఉంటే వారికీ బి ఫామ్ ఉంటుందని నిరాశ పడకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గలిపించాలని కాంగ్రెస్ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నేనే పోటీ చేస్తున్నా నేనే గెలుస్తా అనే నమ్మకం తో పని చేసి 16 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలియించాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమం మోతుకు మానస దుర్గాప్రసాద్ నవీన్ గౌడ్ ప్రశాంత్ 12 వార్డు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వడియారం రైల్వే స్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభం

- **రిజర్వేషన్ కౌంటర్‌ను ప్రారంభించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**చేగుంట, జనవరి 21( ప్రజాస్వరం) :**

చాలా కాలంగా చేగుంట, నార్సింగీ, చిన్న శంకరంపేట మండలాల ప్రజలు ఎదురుచూస్తున్న రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. బుదవారం వడియారం రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను మెదక్ ఎంపీ రఘు నందన్ రావు ప్రారంభించారు. .ఈ సందర్భంగా ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను ప్రారంభించామని తెలిపారు. ఇకపై రైల్వే రిజర్వేషన్ టికెట్ల కోసం హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వడియారం లోనే రిజర్వేషన్ సౌకర్యం లభిస్తుందని త్వరలో చేగుంట లో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. చేగుంట లో రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తయితే రైల్వే ట్రాక్ దాటే సమయంలో జరుగుతున్న ప్రమాదాలకు చెక్ పడుతుందని వాహన రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు.వడియారం రైల్వే స్టేషన్‌లో దేవగిరి ఎక్స్‌ప్రెస్, అజంతా ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఎంపీ వెల్లడించారు. మేడ్చల్ నుండి కామారెడ్డి వరకు రైల్వే డబుల్ ట్రాక్ పనులు ప్రారంభం అయ్యాయి అని డబుల్ ట్రాక్ ప్రారంభమైతే రైళ్ల రాకపోకలు వేగవంతమవడంతో పాటు కొత్త రైళ్లకు మార్గం సుగమం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు స్రవంతి, సాయి కుమార్ గౌడ్ ఉప సర్పంచ్లు రఫీ, నాగ రాజు, పాలక వర్గ సభ్యులు ,బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి , నాయకులు గోవింద్, కొండి స్వామి,భూపాల్ ,ప్రజాప్రతినిధులు, రైల్వే అధికారులు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన



**మేడ్చల్, (ప్రజాస్వరం):**

రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ మీడియా సమావేశం నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ పాట పాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. అంతకు ముందు మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# అంబేద్కర్ భవన ఖాళీ స్థలాన్ని చదును చేస్తున్న వారిని అడ్డుకున్న స్థానికులు

**మేడ్చల్, (ప్రజాస్వరం) :**

మేడ్చల్ సర్కిల్లోని ఇంద్ర నగర్ కాలనీ లో గల సామూహిక అంబేద్కర్ భవనం 1973లో అప్పటి పాలకులు దళితుల కోసం 345 గజాల స్థలాన్ని కేటాయించారు. 1997 లో దళితుల సమావేశాల కోసం 80 గజాలలోశాశ్వత భవనాన్ని నిర్వహించారు. ఆ భవనాన్ని అప్పటి రెవెన్యూ శాఖ మంత్రి దేవేందర్ గౌడ్ భావన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మండలం లోని దళితులందరికి పలు సమావేశాలు కార్యక్రమాలకు భవనాన్ని ఉపయోగించుకుంటూ వస్తున్నారు. అంబేద్కర్ భవనానికి 345 గజాలు కేటాయించి అందులో 80 గజాలు భవనాల నిర్మాణాలు చేపట్టగా మిగతా స్థలంలో ఇంద్రనగర్ కాలనీవాసులు పెళ్లిళ్లు, శుభకార్యాలు పలు కార్యక్రమాలకు, ఉపయోగించుకుంటూ వస్తున్నారు. కాగా కొందరు వ్యక్తులు ఆ స్థలం మాదే అంటూ బుధవారం నాడు జెసిబి తో స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నించడంతో కాలనివాసులు వారిని అడ్డుకొని వెనక్కి పంపారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి స్థలాన్ని కాపాడాలని కోరారు. అలాగే కబ్జాకి ప్రయత్నించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు జీడిపల్లి శివ, రామకృష్ణ, యాదగిరి, లక్ష్మణ్, రావల్కోల్ మహేష్, నల్లవల్లి శ్రీను, మైపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు..



# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**గజ్వేల్, జనవరి 21 (ప్రజాస్వరం) :**

సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామనికి చెందిన ఈరబోయిన నాగరాజు గత కొద్ది రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకుడు కొన్యాల నర్సింహారెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారితో పాటు వార్డు మెంబర్ సత్యనారాయణ, కోలా కృష్ణ తదితరులు ఉన్నారు



# గంజాయిని స్వాధీనం చేసుకున్న మేడ్చల్ పోలీసులు



**మేడ్చల్, (ప్రజాస్వరం) :**

గంజాయిని స్వాధీనం చేసుకొని పలువురిని అరెస్ట్ చేసినట్లు సీఐ సత్య నారాయణ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం మేడ్చల్ స్టేషన్ పరిధిలో గంజాయి క్రయవిక్రయాలు పది మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వారి నుండి 1.12 లీటర్ల ఆషిష్ ఆయిల్,6 కిలోల పొడి గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఆషిష్ ఆయిల్, పొడి గంజాయి ని తెచ్చి హైదరాబాద్ లో అమ్ముతున్నట్లు తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336, EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999